నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

శుక్రవారం 24 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 24, 2023 | VIKARABAD | పేజీలు : 12 PAGES


## 3 గంటల కరెంటుతో రైతుకు కన్నీళ్లే..

- 3 గంటల కరెంట్‌తో వ్యవసాయం ఖతం
- 10 హెచ్‌పీ మోటర్లు.. భస్మాసుర హస్తమే
- పాత రోజులు మరిచిపోలేదని రైతుల ఆవేదన
- కరెంట్ కోతలు, బావుల వద్ద పడిగాపులు మళ్లీ వద్దు
- రైతుల నోట ఒకటే మాటే.. మరోసారి కేసీఆర్ సారు.. హ్యాట్రిక్ సర్కారు
- హస్తం పార్టీకి ఓటేయమని స్పష్టం

3

- 'భూమాత' వస్తే రైతు బతుకు భారమే..
- ధరణితో 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్లు
- ధరణిని తీసేస్తే అవకతవకలకు చోటు.. ఆగమవుతామంటున్న అన్నదాతలు
- కాంగ్రెస్‌ను ఓడించేందుకు ఏకమవుతాం
- ఆదుకుంటున్న సీఎం కేసీఆర్‌కే మద్దతంటున్న రైతాంగం

2

## ధరణి జోలికి వస్తే తరిమికొడుతాం

# కాంగ్రెస్‌కు ఓటేస్తే.. కాటేస్తది





వికారాబాద్ సభకు తరలి వస్తున్న జనం

''నాకు దగ్గర మనిషి, విద్యావంతుడైన బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్‌ను మరోసారి గెలిపించండి.. కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కష్టాలపాలు కావడం ఖాయం.. వికారాబాద్ నియోజకవర్గానికి ఒకే విడుతలో దళితబంధుని అందించి దళితులను ధనవంతులను చేస్తాం.. నేనే స్వయంగా వచ్చి ప్రారంభిస్తా..'' అని బీఆర్‌ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ హామీనిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ దళితులను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటే.. బీఆర్‌ఎస్ వ్యాపారులను చేసి ఆర్థికంగా బలోపేతం చేసిందన్నారు. ప్రజల చిరకాల కోరికైన ప్రత్యేక వికారాబాద్ జిల్లాను నెరవేర్చామన్నారు. ఇక్కడ డిగ్రీ కాలేజీ లేకుంటే మెతుకు ఆనంద్ పట్టుబట్టి మంజూరు చేయించారన్నారు. మెడికల్ కాలేజీ కూడా వచ్చిందని, దీనితోపాటే నర్సింగ్, పారా మెడికల్ కోర్సులు, 450 పడకల ఆసుపత్రి కూడా రానున్నాయన్నారు. జిల్లా నగరానికి సమీపంలో ఉన్నందున రాబోయే రోజుల్లో ఐటీ కార్యకలాపాలను వికారాబాద్ వరకు విస్తరిస్తామన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కాంగ్రెసోళ్లు వేసిన 196 కేసులతో జాప్యం జరిగిందన్నారు. అన్నింటిని అధిగమించి ప్రాజెక్టును పూర్తి చేసుకున్నామని, మరో ఏడాదిలో వికారాబాద్ జిల్లాకు సాగునీరందిస్తామన్నారు. కాంగ్రెస్ నేతలు మూడు గంటల కరెంట్ చాలు, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటున్నారు.. వీటితో వ్యవసాయం చేయడం సాధ్యమా అనేది రైతులు ఆలోచించాలన్నారు. 10 హెచ్‌పీ మోటర్లతో ట్రాన్స్‌ఫార్మర్లు పటాకుల్లా పేలిపోయి మళ్లీ చీకటి రోజులు వస్తాయని హెచ్చరించారు. కర్ణాటకలో 24 గంటల ఇస్తామన్న కాంగ్రెస్.. ఇప్పుడు 5 గంటల కరెంటే ఇస్తున్నదని, దీంతో కన్నడ రైతులు హైదరాబాద్‌కు వచ్చి కాంగ్రెస్‌ను నమ్మి తాము మోసపోయాం.. మీరు మోసపోవద్దని హెచ్చరిస్తూ ధర్నాలు చేస్తున్నారన్నారు. కాంగ్రెసోళ్లు రైతుబంధు దుబారా ఖర్చు, ధరణిని రద్దు చేస్తామంటున్నారు. అవి ఉండాల్నో, పోవాల్నో నిర్ణయించుకోవాలన్నారు. ఎవరో చెప్పిండ్రని ఓటేయొద్దని, 55 ఏండ్లలో కాంగ్రెస్ ఏం చేసింది, పదేండ్లలో బీఆర్‌ఎస్ ఏం చేసిందనేది ఆలోచన చేయాలన్నారు.

–వికారాబాద్, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ)

- కరెంట్ కోతలతో ముప్ప తిప్పలు పెడుతది
- వికారాబాద్ వరకు ఐటీ విస్తరణ
- అనంతగిరిని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం..
- ఏడాదిలో జిల్లాకు 'పాలమూరు-రంగారెడ్డి' నీరందిస్తాం..
- నాకు దగ్గర మనిషి, విద్యావంతుడు ఆనంద్‌ను గెలిపించండి
- ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్





వికారాబాద్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన అశేష జనం